క్లుప్తంగా

ఘనంగా చండీ హోమం

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని శ్రీవిశ్వజ్ఞాన పీఠంలో నవరాత్రుల ముగింపు సందర్భంగా గురువారం చండీయాగం నిర్వహించారు. శ్రీలలితా అమ్మవారి నామస్మరణలు మార్మోగాయి. పీఠాధిపతి రవిశాస్త్రి ఆధ్వర్యాన రుత్వికుల సమక్షంలో హోమ క్రతువు, పూర్ణాహుతి నిర్వహించారు. ఈ సందర్భంగా స్పటిక లింగానికి అన్నాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో పాల్వంచ డీఎస్పీ ఎస్.వెంకటేష్, అశ్వారావుపేట సీఐ టి.కరుణాకర్, ట్రస్ట్ చైర్మన్ ఎస్.గణేష్‌రెడ్డి, విజిలెన్స్ అధికారి విశ్వనాధరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న లయన్స్‌క్లబ్

కొణిజర్ల: కంటి చూపు లేని వ్యక్తికి ఉచితంగా కంటి శస్త్రచికిత్స చేసి వైరా లయన్స్‌క్లబ్ వారు మానవత్వం చాటుకున్నారు. మండలంలోని సింగరాయపాలెంకు చెందిన ఉయ్యాల వీరస్వామికి రెండు కళ్లు కనిపించక పోవడంతో వీరస్వామి కుమారుడు స్థానిక పెద్దలకు విషయాన్ని తెలియజేయగా వారు వైరా లయన్స్‌క్లబ్ వారిని సంప్రదించారు. దీంతో లయన్స్‌క్లబ్ సభ్యులు వీరస్వామికి గురువారం ఉచితంగా కంటి శస్త్ర చికిత్స చేశారు. డాక్టర్ కాపా మురళీ కృష్ణ, డాక్టర్ ఉంద్రు శ్యాంబాబుల ఆధ్వర్యంలో శస్త్ర చికిత్స నిర్వహించారు.

జేవీఆర్ ఓసీలో రక్షణ పక్షోత్సవాలు



బహుమతులు అందజేస్తున్న జీఎం షాలేంరాజు

సత్తుపల్లిరూరల్: మండలంలని జేవీఆర్ ఓసీలో గురువారం రక్షణ పక్షోత్సవాలు మొదలయ్యాయి. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేంరాజు, పీఓ ఎస్.వెంకటాచారి ఆధ్వర్యాన తనిఖీ బృందం కన్వీనర్ ఎం.సురేష్ రక్షణ పతాకాన్ని ఎగురవేసి ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం రక్షణ సూత్రాలు పాటిస్తున్న వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో అధికారులు కుమారస్వామి, జీ.వీ.కోటిరెడ్డి, డి.శ్యాంసుందర్, కేసగాని వేలాద్రి, బి.దేశాయ్, ఎం.సునీల్‌కుమార్, మునేశ్వర్‌రావు, ఎ.ఉదయభాను తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

తల్లాడ: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గురువారం తల్లాడ తహసీల్‌లో వివిధ రాజకీయ పార్టీలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ రవికుమార్ మాట్లాడుతూ.. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ర్యాలీలు, సభలు నిర్వహించాలనుకుంటే ముందుగానే అనుమతి పొందాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాలు పెట్టడం హాస్యాస్పదం

ఏన్కూరు: వైరా నియోజకవర్గంలో దళితుల కుటుంబాల్లో చిచ్చుపెట్టిన బీఆర్‌ఎస్ పార్టీ దళితులు ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందని బహుజన సమాజ్‌పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ ఉదయ్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం జరిగిని బీఎస్పీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వైరా నియో జకవర్గంలో 15వేల మందికి పైగా దళితులు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. సమావేశంలో బీఎస్పీ నాయకులు యంగళ నరేష్, మాడుగుల శరత్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

42 మందిపై బైండోవర్ కేసులు

సత్తుపల్లిటౌన్: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అక్రమ మద్యం అమ్మకాలు జరుపుతున్న పెనుబల్లి మండలానికి చెందిన 42 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు సత్తుపల్లి ఎక్సైజ్ సీఐ వి.రాజశేఖర్‌రావు, ఎస్సై ఏ.సీతారామరావుజు తెలిపారు. అనధికారికంగా మద్యం అమ్మకాలు జరిపితే రూ.లక్ష జరిమానా, ఆరు నెలల జైలు శిక్ష విధిస్తామని పేర్కొన్నారు. ఇక గంగారానికి చెందిన మరో వ్యక్తిపై కూడా బైండోవర్ కేసు నమోదు చేశామని తెలిపారు. అక్రమ మద్యం, నాటుసారాయి, ఎండుగంజాయి పూర్తిగా నిర్మూలించడానికి కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు.

సీపీఎం నాయకుల నివాళి

కొణిజర్ల: మండలంలోని అమ్మపాలెం, బొట్లకుంట గ్రామాల్లో సీపీఎం సీనియర్ నాయకుల మృతికి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, వైరా నియోజకవర్గ ఇన్‌చార్జ్ భూక్యా వీరభద్రం నివాళులు అర్పించారు. అమ్మపాలెం గ్రామానికి ఉయ్యాల వెంకటేశ్వర్లు, బొట్లకుంటలో గండమాల భూషయ్యల దశదిన కర్మలకు హాజరై చిత్రపటాటకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు తాళ్లపల్లి కృష్ణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు అన్నవరపు సత్యనారాయణ, సీపీఐ, బీఆర్‌ఎస్ నాయకులు ఎర్రా బాబు, పొట్లపల్లి శేషగిరిరావు, స్థానికులు అన్నారపు వెంకటేశ్వర్లు, జీవీఎల్ నారాయణ, డాక్టర్ పొట్లపల్లి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతుపై కనికరమేది..?

- ప్రకృతి విపత్తులతో ఆర్థికంగా కుదేలు
- రైతు బంధు రాదు.. బీమా లేదు
- మండలంలో 6 వేల మందిపై ప్రభావం



యడవల్లిలో కౌలురైతు సాగు చేస్తున్న పత్తి చేను

ముదిగొండ: ప్రకృతిలో అయితే అతివృష్టి, లేదంటే అనావృష్టి. వీటి ప్రభావంతో కౌలు రైతు తట్టుకునే ప్రరిస్థితి కనిపించడం లేదు. ఈ ఏడాది పంటలకు అనుకూలంగా ఇంతవరకు సరైన వర్షాలు కురవలేదు. కౌలు రైతులు సరైన పంటలు పండక, మరో వైపు పెట్టిన పెట్టుబడులు రాక నానా ఇబ్బందులకు గురౌతున్నారు.

రైతుబంధు రాదు – బీమా లేదు..

ఏ ప్రభుత్వం వచ్చినా వీరిని ఆదుకునే వారే లేరు. ప్రభుత్వం నుంచి వచ్చే ఏ రాయితీ వారికి వర్తించదు. ఎరువులు, విత్తనాలకు ప్రభుత్వం ఇచ్చే రైతు బంధు వారికి రాదు. బీమా ఉండదు, కష్టించి పనిచేసి పంట పండిద్దామంటే ఏటా కోతల సమయంలో ఆకాల వర్షాలు పడటంతో నోటికాడ ముద్ద చేజారుతుంది. అసలు ప్రభుత్వం వీరిని గుర్తించటానికే ఇష్టపడటం లేదు. పంట పండినా పండకపోయినా యజమానికి మాత్రం కౌలు కట్టాల్సిందే.

మండలంలో 6 వేల మంది కౌలు రైతులు..

మండలంలో 6 వేల మంది కౌలు రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. ఎక్కువగా వరి, మొక్కజొన్న, పత్తి, మిర్చి సాగుచేపడుతున్నారు. చివరగా వీరికి 2012–13లో రుణ అర్హత కార్డులు అప్పటి ప్రభుత్వం అందించింది. దీంతో బ్యాంకులు వారికి పంట రుణాలు అందించింది. ప్రకృతి విపత్తులు ఎదురైతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పరిహారం వీరికి అందేందుకు అవకాశం ఉంది. అయితే ప్రస్తుతం వీరిని గుర్తించటానికి ప్రభుత్వం సుముఖంగా లేదు. ఏకంగా పాస్‌పుస్తకం నుంచి అనుభవందారు కాలమ్ నుంచి ప్రభుత్వం తొలిగించింది. దీంతో పంట రుణాల నుంచి పరిహారం దాకా ప్రభుత్వం నుంచి వచ్చే ఏ పథకంలోనూ వీరు లబ్ధిదారులు కావటం లేదు. దీంతో అటు పంటలు సరిగ్గా పండక, ఇటు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆర్థిక సహకారం లేక కుదేలవుతున్నారు.

చేయూత ఇవ్వడం లేదు..

కౌలు రైతులకు ప్రభుత్వం నుంచే కాకుండా ప్రైవేట్ వడ్డీ వ్యాపారులు సైతం వారికి చూయూతనివ్వడం లేదు. వారు పెట్టుబడులకు ఏదో ఒకటి తాకట్టు పెడితేకాని అప్పు పుట్టే పరిస్థితి. చాలా వరకు రైతులు తమ పిల్లల చదువుల కోసం పట్టణాలకు వెళ్లడంతో స్థానిక రైతులు వారి భూములను కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి..



కౌలు రైతుల్లో ఎక్కువగా సన్న, చిన్నకారు రైతులే ఉన్నారు. ప్రకృతి విపత్తులతో ఈ సీజన్‌లో సగానికి సగం పంట నష్టపోయారు. ప్రభుత్వం నుంచి వీరికి ఏ సాయం అందటం లేదు. కౌలు రైతులకు ఉపయోగపడేలా ప్రభుత్వం మానవత్వంతో ఆలోచించి ఓ ప్యాకేజీ ప్రకటించాలి.

– కోలేటి ఉపేందర్‌రావు, రైతు సంఘం నేత, చిరుమర్రి

కౌలు రైతుకు గుర్తింపు లేదు..



ఏడేళ్ల నుంచి నాలాంటి కౌలు రైతులకు గుర్తింపు లేకుండా పోయింది. కౌలు రైతులను ఆదుకునేలా ప్రభుత్వం తక్షణమే కార్యాచరణ ప్రకటించాలి. ప్రభుత్వం అందించే ప్రతీ రాయితీలు ఆర్థిక సాయం అందేలా చట్టం తీసుకురావాలి. ఆర్థిక సాయం అందకపోవడంతో చాలా చోట్ల కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

– వెంకట్రావు, కౌలు రైతు, కమలాపురం

మరువలేనివి పోలీసుల త్యాగాలు..



గంగారంలో బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న కమాండెంట్ పి.వెంకట్‌రాములు

సత్తుపల్లిరూరల్: పోలీసుల త్యాగాలు మరువలేనివని బెటాలియన్ కమాండెంట్ పి.వెంకట్‌రాములు అన్నారు. మండలంలోని గంగారం 15వ ప్రత్యేక పోలీసు బెటాలియన్ ఆధ్వర్యంలో పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి పట్టణం, గంగారం గ్రామాల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని కమాండెంట్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సమాజ రక్షణ కోసం అసువులు భాసిన పోలీసు అమర వీరులను స్మరిస్తూ ఈ శాంతి ర్యాలీని నిర్వహించటం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ సహాయ దళాధిపతులు ఎం.ఉదయ్‌భాస్కర్‌రావు, ఆర్.నాగేశ్వరరావు, ఆర్‌ఐలు, ఆర్‌ఎస్‌ఐలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను అధికారంలోకి రానివ్వొద్దు..

చింతకాని: ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను నిలిపివేయాలనే కుట్ర పన్నిన కాంగ్రెస్‌ను అధికారంలోకి రానివ్వొద్దని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు తెలిపారు. మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ ఎక్కడా లేనివిధంగా రైతుబంధు పథకాన్ని సీఎం కేసీఆర్ రైతుల కోసం అమలు చేస్తుంటే నిలిపివేయాలని కాంగ్రెస్ నాయకులు కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారని చెప్పారు. ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతుల కోసం ఏమీ చేయకపోగా, ఇప్పుడు పథకాలను నిలిపివేత కుట్ర పన్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో ఎంపీపీ కోపూరి పూర్ణయ్యతోపాటు గురిజాల హన్మంతరావు, మంకెన రమేష్, పానుగోటి రత్నాకర్, వంకాయలపాటి లచ్చయ్య, పెంట్యాల పుల్లయ్య, బొడ్డు వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

అత్యధిక మెజారిటీతో గెలిపించాలి



ఓట్లు అభ్యర్థిస్తున్న మల్లు సూర్య విక్రమాదిత్య

మధిర/ముదిగొండ: మధిర ఎమ్మెల్యే భట్టి విక్రమార్కను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకుడు, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క తనయుడు మల్లు సూర్య విక్రమాదిత్య, మల్లు నందిని కోరారు. గురువారం మధిర పట్టణంలోని ఎంప్లాయిస్ కాలనీ, హనుమాన్ కాలనీ తదితర ప్రాంతాల్లో ఆయన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాల కరపత్రాలను ఓటర్లకు అందజేసి ఓట్లు అభ్యర్థించారు. అదే విధంగా ముదిగొండ మండలంలోని చిరుమర్రిలోని మామిడితోటలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం జరుగుతుందని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కోనా ధని కుమార్, తూమాటి నవీన్ రెడ్డి, సిద్ధంశెట్టి సందీప్, దారా బాలరాజు, అద్దంకి రవికుమార్, డీసీసీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, మండల అధ్యక్షుడు రమేష్‌బాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వీరబాబు, నాయకులు ఆదినారాయణరెడ్డి, వల్లూరి భద్రారెడ్డి, వాక వెంకటేశ్వరరెడ్డి, మట్టా బాబురాంరెడ్డి, పందిరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సండ్ర గెలుపునకు విస్తృత ప్రచారం

తల్లాడ: సత్తుపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థిగా సండ్ర వెంకటవీరయ్యను మరోమారు గెలిపించేందుకు పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం చేయాలని బీఆర్‌ఎస్ యూత్ జిల్లా అధ్యక్షుడు చింతనిప్పు కృష్ణచైతన్య సూచించారు. తల్లాడలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని ఉధృతం చేయాలని తెలిపారు. నాయకులు శీలం శ్రీనివాసరెడ్డి, దూపాటి నరేష్‌రాజు, కాంపాటి శశికుమార్, వినుకొండ వెంకటేశ్వర్‌రావు, గుండ్ల వెంకటి, సురేష్, శివ పాల్గొన్నారు.

అనాథాశ్రమానికి మతిస్థిమితం లేని వ్యక్తులు



మతిస్థిమితం లేని ఇద్దరు వ్యక్తులను అనాథాశ్రమానికి తరలిస్తున్న దృశ్యం

సత్తుపల్లిటౌన్: మతి స్థిమితం లేక సత్తుపల్లిలో సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను స్థానిక పోలీసుల సాయంతో సత్తుపల్లి ఆర్‌కే ఫౌండేషన్ నిర్వాహకుడు మధిరలోని అనాథాశ్రమానికి తరలించారు. దీంతో సీనియర్ సివిల్‌జడ్జి పి.అరుణకుమారి వారిని అభినందించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఇజ్జగాని చెన్నారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆటల పోటీలు

సత్తుపల్లి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో ఆ సంఘం సభ్యులకు అక్టోబర్ 30, 31వ తేదీల్లో ఆటలు, సాంస్కృతిక, సాహిత్య పోటీలు నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కేశవరెడ్డి, బద్రుద్దీన్‌లు గురువారం తెలిపారు. పాటలు, ఏకపాత్ర, కవితలు, చెస్, క్యారమ్స్, స్లో వాకింగ్, మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించి విజేతలను నవంబర్ నెలలో ఖమ్మంలో జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

పాస్టర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

వైరారూరల్: మండలంలోని తాటిపూడి గ్రామంలోని పాస్టర్ అడుసుపల్లి భాస్కర్ మందిరంలో గురువారం జరిగిన వైరా టౌన్ ఏరియా పాస్టర్స్ అసోసియేషన్ సమావేశంలో పాస్టర్లు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైరా మండల అధ్యక్ష, కార్యదర్శులుగా స్టీవెన్ ప్రేమ్‌సన్, సురేష్, ఉపాధ్యక్షుడిగా వినోద్‌కుమార్, కోశాధికారిగా రూపస్‌బాబు, సహాయ కోశాధికారిగా ఝెషయాలతో పాటు ఇతర కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

'మిస్ట్'లో పవర్ సిస్టమ్‌పై అవగాహన

సత్తుపల్లిరూరల్: కొత్తూరులోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం విద్యార్థులకు పవర్ సిస్టమ్ డీరెగ్యులేషన్, ట్రాన్స్‌మిషన్‌లో డింగ్ రిలీఫ్ అనే అంశంపై డాక్టర్ సీహెచ్.సునిల్‌కుమార్ హైదరాబాద్ వారిచే అవగాహన కల్పించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల సందేహాలను సునిల్‌కుమార్ నివృత్తి చేయగా.. కళాశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ జాకీర్ హుస్సేన్, ఐక్యూసీ కో–ఆర్డినేటర్ డాక్టర్ ఎం.వి.రామచంద్రరావు, వివిధ విభాగాల హెచ్‌ఓడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

బీటెక్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

సత్తుపల్లిరూరల్: జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ నిర్వహించి బీటెక్ మొదటి సంవత్సరం ఫైనల్ పరీక్షా ఫలితాల్లో మండలంలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపాల్ వూటుకూరి శేషారత్నకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రముఖ పారిశ్రామిక వేత్త, కళాశాల చైర్మన్ బండి పార్థసారధిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విదలతో పాటుగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, కళాశాల చీఫ్‌కౌన్సిలర్ కెవి.జవహర్, వివిధ భాగాధిపతులు కోట రామకృష్ణప్రసాద్, పాముల శేఖర్‌బాబు, షేక్ యాకూబ్, అడబాల శ్రీనివాసరావులు అభినందనలు తెలిపారు.

పాఠశాలల్లో సీఎం అల్పాహారం ప్రారంభం



మధిరరూరల్: అల్పాహారం తింటున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

మధిరరూరల్/ఎర్రుపాలెం: మధిర పట్టణంలోని బాలికల పాఠశాల ఆవరణలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఎంఈఓ వై ప్రభాకర్ గురువారం సీఎం అల్పాహారం పథకాన్ని ప్రారంభించారు. అదే విధంగా ఎర్రుపాలెం మండలంలోని బనిగండ్లపాడు గ్రామంలోని బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం చల్లా రంగారెడ్డి, స్థానిక పాఠశాల హెచ్‌ఎం జంగా గురునాధరెడ్డితో కలిసి సీఎం బ్రేక్‌ఫాస్ట్ స్కీంను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యరమల కోటారెడ్డి, బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హైమావతి, రాజ్యలక్ష్మి, శోభారాణి, రామకృష్ణ, ఆంజనేయులు, నాగమణి, ఉపాధ్యాయులు లక్ష్మి, చిన్నప్ప, శివకుమార్, రాజేశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు మేరికాంతం, మేరిజ్యోతి, మహాలక్ష్మి, బొగ్గుల ఉమా మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు అభివృద్ధిని వివరించండి

మధిర నేతల సమావేశంలో మంత్రి పువ్వాడ



మాట్లాడుతున్న మంత్రి అజయ్ కుమార్

మధిర: మధిర నియోజకవర్గం అభివృద్ధికి, ప్రజలకు అందిన సంక్షేమ ఫలాలను గడపగడపకు వివరించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సూచించారు. ఖమ్మంలో గురువారం మధిర నియోజకవర్గ స్థాయి ముఖ్య నేతల సమావేశం బీఆర్‌ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజ్ అధ్యక్షతన జరగగా మంత్రి మాట్లాడారు. మధిర నియోజకవర్గ నాయకత్వం అద్భుతంగా పనిచేస్తోందని తెలిపారు. అక్కడ పార్టీ ఎమ్మెల్యే లేకున్నా నాయకులు సమన్వయంతో పనిచేస్తుండడం గర్వంగా ఉందన్నారు. ఏదిఏమైనా వచ్చేఎన్నికల్లో మధిరలో గెలిచేది లింగాల కమల్‌రాజేనని స్పష్టం చేశారు. కాగా, ప్రతీ గడపకు ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తే గెలుపు సులువవుతుందని తెలిపారు. ఒకరు గోదావరి జలాలతో పాలేరు ప్రజల కాళ్లు కడుగుతానని చెప్పి, నేడు ఖమ్మం ప్రజల కాళ్ల కోసం ఎదురుచూస్తున్నారని మాజీ మంత్రి తుమ్మలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్‌ఎస్ పార్టీ అన్ని సీట్లు గెలుచుకుంటుందని పువ్వాడ ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, నాయకులు సామినేని హరిప్రసాద్, పుల్లయ్య, మల్లాది వాసు, గుర్రం రామారావు, చావా రామకృష్ణ, బంధం శ్రీనివాస్, శీలం వెంకటరెడ్డి, కరివేద వెంకటేశ్వరరావు, కనుమూరు వెంకటేశ్వరరావు, పంబి సాంబశివరావు, మొండితోక జయాకర్, బంకా మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ప్రచారం చేయండి



మాట్లాడుతున్న ఎంపీ నాగేశ్వరరావు

కల్లూరు/కల్లూరురూరల్: రాష్ట్రంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలుచేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలనే కాక ఎన్నికల మేనిఫెస్టోను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు సూచించారు. కల్లూరులో గురువారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలుచేశారని తెలిపారు. ఇక రైతు బంధు, దళితబంధు నిలిపేయాలని కాంగ్రెస్ నేతలు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిన విషయాన్ని కూడా ప్రజల్లో తీసుకెళ్లాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడగా జెడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, బీఆర్‌ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు చింతనిప్పు కృష్ణచైతన్యతోపాటు రామకృష్ణ వెంకటేశ్వర్లు, కిరణ్, అంజి, పాలెపు రామారావు, ఇస్మాయిల్, లక్ష్మణరావు, డాక్టర్ లక్కినేని రఘు, మేకల కృష్ణ తదితరులు పాల్గొన్నారు. కాగా, ఎంపీ నామా పీఏ నాగరాజు తండ్రి వీరస్వామి ఇటీవల మృతి చెందగా వారి ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

బీఆర్‌ఎస్ జెండా ఎగరడం ఖాయం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

కల్లూరురూరల్: ప్రజా బలంతో సత్తుపల్లి నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ జెండా ఎగరడం ఖాయమని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తెలిపారు. గురువారం కల్లూరు మండలంలోని పడమట లోకవరం, తూర్పు లోకవరం, పుల్లయ్య బంజరు, హనుమాతండ, క్రిష్టయ్య బంజరు, పాయపూర్, ఓబుల్‌రావు బంజరు, యజ్ఞ నారాయణపురం, ముచ్చవరం గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేసిన అభివృద్ధిని చూసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. బీఆర్‌ఎస్ పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, జెడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, సొసైటీ చైర్మన్ లక్ష్మణరావు, జెడ్పీటీసీ కోఆప్షన్ సభ్యులు ఎండీ ఇస్మాయిల్, లక్కినేని రఘు, నాయకులు కొండల్‌రావు, కృష్ణారావు, నారాయణరావు, సూర్యనారాయణ, వెంకటేశ్వరావు, వెంకటేశ్వరరావు, మాన్‌సింగ్, పాల్గొన్నారు.

పథకాల నిలుపుదల హేయమైన చర్య



సమావేశంలో మాట్లాడుతున్న కమల్‌రాజ్

ముదిగొండ: రైతుబంధు నిధులు నిలిపివేయాలని, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఈసీకి లేఖ రాయడం హేయమైన చర్య అని జెడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్ పేర్కొన్నారు. ముదిగొండలో గురువారం సర్పంచ్ మందరపు లక్ష్మివెంకన్న నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడో ప్రకటించిన పథకాలు సైతం ఎన్నికలను సాకుగా చూపి నిలిపివేయమని కాంగ్రెస్ కుట్ర పన్నుతోందని, ఇది సరైంది కాదని, ఇది ప్రజలు గమనిస్తూనే ఉన్నారని పేర్కొన్నారు. నవంబర్ 30న ప్రజలు తగిన గుణపాఠం చుపుతారని అన్నారు. సమావేశంలో ఎంపీపీ సామినేని హరిప్రసాద్, రైతుసమితి మండల కన్వీనర్ పోట్ల ప్రసాద్, నాయకులు ఎర్ర వెంకన్న, మీగడ శ్రీనివాస్‌యాదవ్, బంకా మల్లయ్య, లక్ష్మారెడ్డి, వెంకట్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం



వైరా: కాంగ్రెస్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



చింతకానిలో..


వైరా/ఏన్కూరు/కారేపల్లి: సార్వత్రిక ఎన్నికలు ముగిసే వరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిలిపివేయాలంటూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడాన్ని నిరశిస్తూ బీఆర్‌ఎస్ శ్రేణులు గురువారం వైరా, ఏన్కూరుతో పాటుగా కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు బానోత్ సురేష్‌నాయక్, యంద్రాతి మోహన్‌రావు, వాసిరెడ్డి వెంకటేశ్వర్లు, నామ వెంకయ్య, పటాన్ జలాల్‌ఖాన్, చీటి కోటేశ్వరావు, జెడ్పీటీసీ వాంకుడోతు జగన్ నాయక్, ఎంపీపీ మాలోత్ శకుంతల, వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, నాయకులు సత్యనారాయణ, సంతగుడి చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, రవీందర్, శ్రీను, బద్దూలాల్, రాములు, హనీఫ్ పాల్గొన్నారు.

మధిర/ముదిగొండ/చింతకాని: ప్రభుత్వ పథకాలను నిలిపివేయాలని ఎన్నికల కమిషన్‌కు చేసిన ఫిర్యాదుకు నిరసనగా మధిర, ముదిగొండ ప్రధాన సెంటర్‌లో, చింతకానిలో బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమాలల్లో రైతుబంధు సమితి మండల కన్వీనర్ పోట్ల ప్రసాద్, అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మారెడ్డి, వెంకట్‌గౌడ్, నాయకులు ఎర్ర వెంకన్న, పసులేటి వెంకట్, బంకా మల్లయ్య, తోట ధర్మ, అనంతరాములు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పుల్లయ్య, ఎంపీపీ పూర్ణయ్య, వైస్ ఎంపీపీ హనుమంతురావు, రైతుబంధు సమితి జిల్లా సభ్యులు రమేష్, మండల కన్వీనర్ రత్నాకర్, ఏఎంసీ డైరెక్టర్ లచ్చయ్య, నాయకులు గడ్డం శ్రీను, బండి రామారావు, బీఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

ముదిగొండలో అమృత్ కలశ యాత్ర

ముదిగొండ: నెహ్రూ యువకేంద్ర ఖమ్మం ఆధ్వర్యంలో ముదిగొండ జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం మేరీ మట్టి – మేరా దేశ్ కార్యక్రమం నిర్వహించారు. బ్లాక్ లెవల్ అమృత్ కలశ యాత్ర మేళ్లతాళ్లాలతో కోలాటాలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, హెచ్‌ఎం శాంతి, పంచాయతీ కార్యదర్శులు సంపత్, మణి, రజని పాల్గొన్నారు.

పల్లెల్లో బతుకమ్మ వేడుకలు



తల్లాడ: రామానుజవరంలో 15 అడుగుల బతుకమ్మ వద్ద మహిళలు

కల్లూరురూరల్/తల్లాడ: కల్లూరు మండలంలోని పుల్లయ్య బంజరులో బతుకమ్మ ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా తల్లాడ మండలంలోని రామానుజవరం గ్రామంలో 15 అడుగులు, నారాయణపురంలో 14 అడుగుల బతుకమ్మలను ఏర్పాటు చేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా రామానుజ సర్పంచ్ కోటారెడ్డి, శివపార్వతి దంపతులు కోలాట బృంధాలకు ఏకరూప చీరలను అందించారు. అనంతరం ట్రాక్టర్లపై ఊరేగించి నిమజ్జనం చేశారు.